తగిన మూల్యం చెల్లించక తప్పదు



సీఎం జగనన్నపై దాడి చేయించిందెవరో జనానికి బాగా అర్థమైంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీ ఓటర్ల నుంచి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇలాంటి నీచ రాజకీయాలు చేయడం తొలి నుంచీ టీడీపీకీ వెన్నతో పెట్టిన విద్యే.. ప్రజాసామ్యంలో ఇలాంటి నీచరాజకీయాలని జనం సహించరు.

–పవిత్ర, ఏపీ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్

ఇది పిరికిపందల చర్య



దాడులు చేసి గెలవాలని అనుకోవడం చంద్రబాబుకు బాగా తెలిసిన విద్య. ఆయన రాజకీయాలు చేసేకాలం ఎప్పుడో పోయింది. ఇప్పుడు జనం బాగా చైతన్యవంతులయ్యారు. విజయవాడలో సీఎంపై ఎందుకు దాడి చేశారో జనానికి బాగా తెలుసు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు తెలుస్తుంది జనం దెబ్బ ఎలా ఉంటుందో.

– సుభాష్ చంద్రబోస్, సూపర్‌బజార్ అధ్యక్షులు, పలమనేరు

జగన్‌పై దాడి హేయమైన చర్య



విజయవాడలో సీఎంపై జరిగిన దాడి చాలా హేయమైన చర్య. ఇలాంటి కుత్సిత రాజకీయాలు చేయడం తగదు. ప్రజాక్షేత్రంలో తమ బలమేమిటో నిరూపించుకోవాలేగానీ ఇలాంటి నీచమైన చర్యలకు శోచనీయం.

–సోమచంద్రారెడ్డి, జిల్లా మేధావుల అసోసియేషన్ అధ్యక్షులు, పలమనేరు

సత్తా ఉంటే ఎన్నికల్లో తేల్చుకోవాలేగానీ..



ప్రజాదరణ కలిగిన జగన్‌పై ప్రతిపక్షాలు ఇలాంటి రాళ్లదాడి చేయడం ఘోరమైన చర్య. ఇలాంటి నీచ రాజకీయాలను జనం నమ్మరు. సత్తా ఉంటే ఎన్నికల్లో తేల్చుకోవాలనే గానీ ఇలాంటి దాడులు చేయడం మంచిది కాదు.

–పుష్పరాజ్, ఎస్సీ టీచర్ల అసోసియేషన్ నేత, పలమనేరు

ఇది మంచి పద్ధతి కాదు



సీఎంపై రాళ్లదాడి చాలా దురదృష్టకరం. ఎవరికి జనం మద్దతుంటే వారు విజయం సాధిస్తారు. అంతేగానీ ఇలాంటి నీచ రాజకీయాలను చేయడాన్ని, కుట్రలను జనం సహించరు. వాళ్లే బుద్ధి చెబుతారు.

–గణేష్ యాదవ్, సంఘ సేవకులు, పలమనేరు

ఓటమి భయంతోనే చంద్రబాబు కుట్రలు



పలమనేరు: ఆందోళన చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పులిచెర్ల: సమావేశంలో మాట్లాడుతున్న పోకల అశోక్‌కుమార్



పుంగనూరు: మాట్లాడుతున్న పెద్దిరెడ్డి, నాగభూషణం, అలీమ్‌బాషా



గంగవరం: రహదారిపై ధర్నా చేస్తున్న నాయకులు



వీ.కోట: నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



రొంపిచెర్ల: విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



చౌడేపల్లె: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, పక్కన జెడ్పీటీసీ తదితరులు

- జనాదరణ చూసి ఓర్వలేక సీఎంపై దాడులు
- దాడికి నిరసనగా వైఎస్సార్‌సీపీ ఆందోళన
- ఎన్నికల్లో చంద్రబాబు అండ్‌కోకు తగిన శాస్తి తప్పదని మండిపాటు

పలమనేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో లభిస్తున్న విశేష ఆదరణకు ఎన్నికల్లో తప్పదనే భయంతో చంద్రబాబు, లోకేష్ రాళ్ల దాడి కుట్రలకు తెరదీశారని పలమనేరు వైఎస్సార్‌సీపీ నాయకులు ఆరోపించారు. విజయవాడలో సీఎంపై జరిగిన దాడిని ఖండిస్తూ పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఆదివారం వైఎస్సార్ సీపీ నాయకులు ఆందోళన చేశారు. చంద్రబాబు, కూటమి నేతలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జాఫర్, మాజీ కన్వీనర్ మండీసుధా, ఆస్పత్రి వైస్ చైర్మన్ ముజ్జు, ఎస్టీ నేత శ్రీనివాసులు తదితరులు మాట్లాడారు. రాష్ట్రంలో టీడీపీ, జనసేన దగుల్బాజీ రాజకీయాలను చూసి జనం ఏవగించుకుంటున్నారని, అయినా వారి తీరు మారడం లేదని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు అండ్‌కోకు తగిన శాస్తి తప్పదన్నారు. గతంలో ఎన్టీఆర్‌పై చెప్పులదాడి, జగన్‌పై కోడికత్తి దాడి, ఇప్పుడు రాళ్ల దాడి చంద్రబాబు నీచ రాజకీయాలకు నిదర్శనమని నిప్పులు చెరిగారు. కౌన్సిలర్లు కమాల్, రహీంఖాన్, నయాజ్, నాగరాజ్, శ్యామ్‌సుందర్ రాజ్, శ్యామ్, ముజ్జు, హయాత్, నవీన్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి ఇది గొడ్డలిపెట్టు

గంగవరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి ప్రజాస్వామినికి గొడ్డలిపెట్టు అని, పథకం ప్రకారం టీడీపీ నాయకులే రాళ్ల దాడి చేయించారని వైఎస్సార్‌సీపీ నేతలు మండిపడ్డారు. ఆదివారం గంగవరంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. 14 రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సిద్ధం సభలు, బస్సు యాత్రకు ప్రజల నుంచి సీఎంకు లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు లాంటి దుష్టశక్తులు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు వైఎస్సార్ సీపీకి పట్టం కట్టడం తథ్యమన్నారు. ఇలాంటి చర్యలకు ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ నిరసనలో పార్టీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మహేష్, బాలు, ఆనంద, బోస్‌రెడ్డి పాల్గొన్నారు.

టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు

బైరెడ్డిపల్లె: ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టీడీపీ దాడులకు పాల్పడుతోందని ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల వైఎస్సార్‌సీపీ పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి విమర్శించారు. రాజకీయంగా జగనన్నను ఒంటరిగా ఢీకొనలేని టీడీపీ, జనసేన, బీజేపీలను వెంట తెచ్చుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు సరి కాదని నిరసన వ్యక్తం చేశారు. జగనన్న రక్తం కళ్లజూసిన చంద్రబాబుకు పుట్టగతులుండవని, రాబోయే ఎన్నికలు టీడీపీకి చివరి ఎన్నికలు కావడం ఖాయమన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

వీ.కోట: సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ ఓటమిని గ్రహించిన చంద్రబాబు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయించారని నిరసిస్తూ ఆదివారం వీ.కోటలో వైఎస్సార్ సీపీ నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పీఎస్ నాగరాజు, ఎస్‌ఏగౌస్, మండల కన్వీనర్ బాలగురునాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించి శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, నాయకులు ధవనంభక్త, ఆంజనేయులు, కుమార్‌రాజా, పూలనాగ, రమేష్, పీఎస్ హరి, చలపతి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్‌పై దాడి హేయం

పుంగనూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాళ్ల దాడితో హత్యాయత్నానికి ఒడిగట్టడం హేయమని, తెలుగుదేశం పార్టీ తన నీచ సంస్కృతిని మరోసారి చాటుకుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా మండిపడ్డారు. ఆదివారం వారు మీడియా ఏర్పాటు చేసి సీఎంపై దాడి ఘటనను ఖండించారు. కొంత కాలంగా చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్‌కళ్యాణ్.. జగన్‌ను వదిలిపెట్టేది లేదని, అంతు చూస్తామంటూ బహిరంగంగా రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని, పథకం ప్రకారమే సీఎంపై హత్యాప్రయత్నానికి కుట్రలు చేశారని ఆరోపించారు. ఇది పిరికిపందల చర్య అని, ఉమ్మడి పార్టీలను ప్రజలు భూస్థాపితం చేయడం ఖాయమని హెచ్చరించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, బోయకొండ డైరెక్టర్ రాజేష్, బలిజ సంఘ నాయకురాలు మాధురి, అమ్ముకుట్టి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంపై హత్యాయత్నం ప్రతిపక్షాల కుట్ర

చౌడేపల్లె: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం వెనుక ప్రతిపక్షాల కుట్ర ఉందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి ఆరోపించారు. ఆదివారం సాయంత్రం చౌడేపల్లెలో వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దోషులకు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, చిత్తూరు, రాజంపేట పార్లమెంట్ సెగ్మెంట్ యూత్ అధ్యక్షుడు మిద్దింటి కిషోర్‌బాబు, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, సర్పంచ్ రఘురామిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీనర్సయ్య, వెంకటరమణ, యర్రం రెడ్డి, బీఎస్ రెడ్డి, రామూర్తి పాల్గొన్నారు.

ఇది ప్రజాస్వామ్యంపై దాడి : ఎమ్మెల్సీ

- నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన
- చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు



కుప్పం: అంబేడ్కర్ విగ్రహం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్సీ భరత్



రామకుప్పం: బల్లలో అంబేడ్కర్ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కుప్పం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై అల్లరిమూకలు చేసిన దాడి ప్రజాస్వామ్యంపై దాడిగా ఎమ్మెల్సీ వ్యాఖ్యానించారు. ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని కుప్పం బస్టాండులోని ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రిపై దాడి ఘటనను నిరసిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి అంబేడ్కర్ విగ్రహం ఎదుట బైఠాయించి చంద్రబాబు వ్యతిరేకంగా ప్లకార్డులు చేతపట్టి గంట పాటు ఆందోళన చేశారు. ఆయన మాట్లాడుతూ, జగన్‌మోహన్ రెడ్డి 14 రోజులుగా నిర్వహించి బస్సు యాత్రకు లభించిన ప్రజాదరణ చూసి ఓర్వలేక ఓటమి భయంతో చంద్రబాబు ఆయన కూటమి దాడి చేయించిందని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపును ప్రజాకోర్టులో తేల్చుకోవాలేగానీ ఇలా దాడి ఘటనలతో లబ్ధి పొందాలని చూడటం సిగ్గుచేటని మండిపడ్డారు. ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహన్ రెడ్డి రెండవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కుప్పంలో కూడా వైఎస్సార్ సీపీ గెలుపు తథ్యమన్నారు. జెడ్పీ మాజీ చైర్మన్ సుబ్రమణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్, ఏఎంసీ చైర్మన్ విద్యాసాగర్, జెడ్పీటీసీలు శరవణ, కృష్ణమూర్తి, కుప్పం మండల కన్వీనర్ మురుగేష్, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లలో ధర్నా

రామకుప్పం: శనివారం రాత్రి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడికి నిరసనగా ఆదివారం మండలంలోని బల్ల గ్రామంలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ నేతలు, స్థానికులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. సర్పంచ్ విజయ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డికి ప్రజల్లో పెరుగుతున్న జనాదరణ చూసి ఓర్వలేక టీడీపీ ఇలాంటి దాడులకు తెగబడుతోందని ఆరోపించారు.

32మందిపై కేసు నమోదు

ఇదిలావుండగా ముందస్తు అనుమతి లేకుండా ధర్నా కార్యక్రమం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి ధిక్కరించి దిష్టిబొమ్మ దహనం చేశారని బల్ల గ్రామానికి చెందిన 32 మందిపై ఎంసీసీ బృందం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివకుమార్ తెలిపారు.

ఓటమి తప్పదనే భయంతో కుట్రలు: పోకల

పులిచెర్ల(కల్లూరు): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మేమంతా సిద్ధం సభలకు వస్తున్న అశేష ఆదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు అండ్‌కో రాళ్ల దాడికి ఉసిగొల్పడం పిరికిపందల చర్య అని టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్ ఖండించారు. పులిచెర్లలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేమంతా సిద్ధం సభలకు లభిస్తున్న స్పందన చూసి ప్రతిపక్షాలకు గుండెల్లో దడ మొదలైందని, ఓటమి తప్పదనే భయంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు కుట్రలకు తెరదీశారని ఆరోపించారు. పోలీసులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి దాడికి పాల్పడిన వారిని, దీని వెనుక ఉన్న సూత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జెడ్పీటీసీ మురళీధర్, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, రాయల్‌మోహన్, గురుస్వామి, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, కేశవరెడ్డి, శ్రీధర్,అమరనాథరెడ్డి, గంగయ్య, శ్రీనివాసులురెడ్డి, జాఫర్ హుస్సేన్ పాల్గొన్నారు.

నిందితులను అరెస్ట్ చేయాలి

రొంపిచెర్ల: సీఎం జగన్‌మోహన్ రెడ్డి నిర్వహిస్తున్న బస్సు యాత్రకు లభిస్తున్న స్పందన చూసి ఓర్వలేకనే టీడీపీ వారు దాడులకు తెగ బడుతున్నారని ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి , జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి మండిపడ్డారు. రొంపిచెర్లలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. దాడులతో భయపెట్టి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ఉమ్మడి కూటమి భావిస్తోందని, ప్రజాక్షేత్రంలో దీనికి భారీమూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఇబ్రహీంఖాన్, నాయకులు చెంచురెడ్డి, కోటా వెంకటరమణ, సూర్య నారాయణరెడ్డి, విజయశేఖర్, విజయభాస్కర్ రెడ్డి, చిన్న నాగరాజ, లక్ష్మయ్య, నాగరాజ, కరీముల్లా, సైపుల్లాఖాన్, కమలాకర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

భరత్ గెలుపు కోసం ప్రచారం



కరపత్ర ప్రచారం చేస్తున్న నాయకులు

కుప్పం రూరల్: జగనన్నతోనే రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి సాధ్యమని టౌన్‌బ్యాంకు చైర్మన్ భాగ్యరాజ్ ప్రభంజన్ అన్నారు. ఆదివారం మండలంలోని పరకుంట్లపల్లెలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్ళి పార్టీ కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. 35 ఏళ్లుగా పాతుకుపోయిన చంద్రబాబును ఓడించాలని కోరారు. నాయకులు శీను, గిరి, సురేష్, గణపతి పాల్గొన్నారు.

ఊరేగింపులకు అనుమతి తప్పనిసరి

పలమనేరు: నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ఊరేగింపులు, సమావేశాలు, దేవాలయాల వద్ద పండుగలు, ఉత్సవాలు మొదలైన వాటి నిర్వహణకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని పలమనేరు ఆర్డీఓ మనోజ్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. కొన్ని గ్రామాల్లో ఆలయాల ప్రారంభోత్సవాలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని, వీటిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు నిబంధనలు పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

అగ్నిమాపక వారోత్సవాలు

పలమనేరు: పట్టణంలోని అగ్నిమాపక కేంద్రంలో శనివారం నుంచి అగ్నిమాపక వారోత్సవాలు మొదలయ్యాయి. మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో అగ్నిప్రమాదాల్లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. ఈనెల 20 వరకూ వారోత్సవాలు నిర్వహించనున్నట్టు ఫైర్ ఆఫీసర్ మనోగరన్ తెలిపారు.

ఆర్టీసీ సిబ్బందికి బహుమతులు

పుంగనూరు: పుంగనూరు ఆర్టీసీ డిపోలో డీజిల్ పొదుపు చేసిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు డీఎం సుధాకరయ్య ఆదివారం బహుమతులు అందజేశారు. డ్రైవర్లు జీఎం బాషా, ఎస్‌ఎఫ్ బాషా, అలాగే కండక్టర్ పీఎస్ మల్లేశ్వర్, వీడీ ప్రసాద్‌లకు నగదు బహుమతులను పంపిణీ చేశారు. వీరు అత్యధికంగా ఇపికె, హెచ్‌ఎస్‌డి ఆయిల్‌ను పొదుపు చేసినందుకు బహుమతులు అందజేసినట్టు డీఎం తెలిపారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపు
- బెంగళూరులో ఆత్మీయ సమావేశం



వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ, జనసేన నేతలు

బైరెడ్డిపల్లె: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగనన్న పాలనలో పలమనేరు నియోజకవర్గంలో అభివృద్ధి జరిగింటే మరోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఎన్.వెంకటేగౌడ కోరారు. బెంగళూరులో విద్యా, వ్యాపార, ఉద్యోగ నిమిత్తం స్థిరపడ్డ పలమనేరు నియోజకవర్గ ప్రజలతో ఆదివారం ఎమ్మెల్యే ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి, అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన మాట్లాడారు. జగనన్న పాలనలో పలమనేరు నియోజవర్గంలో చేసిన అభివృద్ధిని వివరించారు. ప్రతిపక్షాలు తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా తిప్పికొట్టాలన్నారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలు, పేదలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును ప్రజలందరికీ వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసేలా చూడాలని కోరారు. అనంతరం పలమనేరు నియోజకవర్గం నుంచి టీడీపీ, జనసేన పార్టీ నాయకులు వైఎస్సార్ సీపీలో చేరారు.

జై భీమ్



రామకుప్పం: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ భరత్



పలమనేరు: నివాళులర్పిస్తున్న ఏపీ ఎన్జీఓలు



పెద్దపంజాణి: అంబేడ్కర్ చిత్రపటం ఊరేగింపు



రామకుప్పం: స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో ఆదివారం సాయంత్రం దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా కుప్పం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ భరత్ హాజరై అంబేడ్కర్ విగ్రహానికి భారీ పూలహారం వేసి నివాళులర్పించారు. అనంతరం దళిత సంఘాల నేతలతో కలసి కేక్ కట్ చేసి మాట్లాడారు. ప్రపంచం గర్వించదగ్గ మేధావులలో అంబేడ్కర్‌కు ప్రముఖస్థానం ఉందని, ఆయన జీవితం భావితరాలకు ఆదర్శనీయమన్నారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులు అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి, ఎంపీపీ సుబ్రమణ్యం, సర్పంచ్ మురళీకృష్ణ, మండల కన్వీనర్ విజలాపురం బాబురెడ్డి, కో–కన్వీనర్ చంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు అప్పి, దళిత నేతలు మురుగేష్, రఘు, వెంకటేశు మాదిగ, సిద్ధప్ప, బుర్రా సతీష్, సుగుణప్ప, నారాయణస్వామి, పెనువేలు సింహ, తన్వీద్, తజుముల్ పాషా పాల్గొన్నారు.

గుడుపల్లె: శెట్టిపల్లె, సంగనపల్లె, గుడుపల్లె, చీకటిపల్లె గ్రామాలలోని అంబేడ్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో అంబేడ్కర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి : ఎంపీ

పుంగనూరు: డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ ఆశయ సాధనకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని, ఆ దిశగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేసిందని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి మాట్లాడారు. అలాగే మున్సిపల్ కమిషనర్ నరసింహప్రసాద్, కార్మికులు, దళిత నాయకులు ఎం.శంకరప్ప, రాజు, పెంచుపల్లి కృష్ణ, చెన్నరాయుడు, శ్రీనివాసులు ఘన నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో సంఘ ప్రతినిధులు చెంగారెడ్డి, రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. దళిత నాయకులు పాల్గొన్నారు.

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతిలో హెచ్‌ఎం నాగరాజారెడ్డి మాట్లాడారు. బస్టాండులో కూరపర్తి శ్రీనివాసులు, కృష్ణమూర్తి, శేఖర్, తదితరులు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సదుం: స్థానిక అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎంపీపీ ఎల్లప్ప మాట్లాడారు. జోగివారిపల్లెలో చిన్నారులు అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. గుండ్లూరువారిపల్లెలో అంబేడ్కర్ విగ్రహానికి గ్రామస్తులు నివాళులు అర్పించారు. శ్రీనివాసులు, రమేష్, వేణు, చౌడప్ప పాల్గొన్నారు.

106 రామిరెడ్డిగారిపల్లెలో..

పులిచెర్ల(కల్లూరు): 106 రామిరెడ్డిగారిపల్లెలో అంబేడ్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ మురళీధర్, జిల్లా ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, గురుస్వామి,రాజేష్, శ్రీనివాసులు, సతీష్, జేడీ నారాయణ, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆసర సంస్థ అధ్యక్షుడు ధనంజయ, విద్యావేత్త రఘునాథ్, నారాయణస్వామి, నూరేషా, ఓబులేసు, గిరిబాబు, సైపుల్లాఖాన్, రమణ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకెళదాం

పలమనేరు: అంబేడ్కర్ జయంతిని పలమనేరు వైఎస్సార్‌సీపీ నాయకులు, పార్టీ ఎస్సీ విభాగం, మాల మహానాడు, దళిత నేతలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు, రాజకీయ పార్టీలు, ఎస్సీ ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా నిర్వహించాయి. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం అన్నదానం చేశారు. ఏఎంసీ చైర్మన్ హేమంత్‌కుమార్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ జాఫర్, పట్టణ మాజీ కన్వీనర్ మండీసుధా మాట్లాడారు. పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లోనూ జయంతి వేడుకలు నిర్వహించాయి. మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, కౌన్సిలర్లు, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నేతలు పాల్గొన్నారు.

గంగవరం: మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, అంబేడ్కర్ కమిటీ సభ్యులు తదితరులు స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. నాయకులు మహేష్, రెడ్డి, ఆనంద, బాబు, అనిల్ పాల్గొన్నారు.

పెద్దపంజాణి: స్థానికఅంబేడ్కర్ విగ్రహానికి ఎంపీపీ ఎస్.రెడ్డెప్ప పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. అనంతరం అంబేడ్కర్ చిత్ర పటాన్ని పలమనేరు–పుంగనూరు జాతీయ రహదారిపై ఊరేగించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర, మాల మహానాడు మండల అధ్యక్షులు మంజునాథ్, అమరనాథ్, డివిజన్ అధ్యక్షులు కెళవాతి సుబ్రమణ్యం, దళిత నాయకులు తిప్పయ్య, అమరనారాయణ, వెంకటేష్, రావుచంద్ర పాల్గొన్నారు.

వి.కోట: స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌ఏ గౌస్, మండల కన్వీనర్ బాల గురునాథ్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, కుమార్‌రాజా, దళిత నాయకులు గణపతి, శివరాం, సుబ్రమణ్య, దొరస్వామి,సురేంద్ర పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి ఓట్లు అడుగుతున్నాం



పుంగనూరులో ప్రచారం చేస్తున్న నాయకులు



పుంగనూరు: కంగానెల్లూరులో..

పుంగనూరు: ఏ ప్రభుత్వాలూ చేయని విధంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించి ఓట్లు అడగడం రికార్డు సృష్టించడమేనని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం అన్నారు. ఆదివారం స్థానిక కొత్తయిండ్లు, కొత్తపేట, బిలాల్ మసీదువీధి ప్రాంతాలలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా , జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ముతో ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డిలకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే కంగానెల్లూరులో ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, పట్టణంలో కొత్తయిండ్లు, ఎంబీటీ రోడ్డు ప్రాంతాలలో లయన్స్ క్లబ్ జిల్లా పీఆర్‌వో డాక్టర్ శివ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ శరణ్, రెడ్డి జన సంక్షేమ నాయకులు త్రిమూర్తిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు బాలసుబ్రమణ్యం, పిఎల్.శ్రీధర్, మాజీ సైనికులు కృష్ణప్ప, శ్రీనివాసులు, నానబాలగణేష్, రెడ్డెప్ప, ముస్లిం మైనార్టీల నాయకుడు బీటీ. అతావుల్లా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

భర్త గెలుపు కోసం..



కరపత్ర ప్రచారం చేస్తున్న పావనీ గౌడ

వీ.కోట: మండలంలోని ఓగు పంచాయతీలో ఎమ్మెల్యే వెంకటేగౌడ సతీమణి పావనీ గౌడ ఆదివారం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్ర ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అయిన తన భర్త ఎమ్మెల్యే వెంకటేగౌడను మరోసారి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ఐదేళ్లలో వెంకటేగౌడ గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసారని వివరించారు. ఎంపీపీ సతీమణి శ్యాలిని, నాయకులు సురేష్, భూపతి, అమరనాథ్, పంచాయతీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న ఎంపీపీ రెడ్డెప్ప, నేతలు

బైరెడ్డిపల్లె: మండలంలోని ఆకులకొత్తూరు, చలగానిపల్లె, బొల్లొనికుంటలో ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ ఆర్.కేశవులు, రాజంపేట ఎన్నికల వైఎస్సార్‌సీపీ పరిశీలకులు బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి పార్టీ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. పలమనేరు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడను మరోసారి గెలిపించాలని కోరుతూ ఇంటింటా కరపత్ర ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు రూప, నారాయణస్వామి, మండల కన్వీనర్ కార్తీక్, మండల యూత్ ప్రెసిడెంట్ మహేష్, సర్పంచులు వెంకటేష్, బాలక్రిష్ణగౌడు, రాజప్ప, దేవేంద్రరెడ్డి, చంద్రమౌళి, రవిచంద్ర, నారాయణరెడ్డి, రమణారెడ్డి, ఎంపీటీసీలు అమరావతి, నాగరాజ, ధనలక్ష్మి, సురేష్, వైఎస్సార్‌సీపీ నేతలు తీర్థం కేశవులు, బాలాజీ, మునెప్పగౌడు, ప్రవీణ్, తబ్రాజ్, ఫైజుల్లా, షాకీర్, జయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేతల చేరిక



పార్టీ చేరిన మేస్త్రీ వెంకట్రమణ దంపతులు

పుంగనూరు: పట్టణంలోని మేలుపట్ల ప్రాంతానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మేస్త్రీ వెంకట్రమణ, ఆయన భార్య కాంతమ్మ ఆదివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, వైస్ చైర్‌పర్సన్ లలిత ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. చైర్మన్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, బోయకొండ ఆలయ డైరెక్టర్ రాజేష్, ఉమాదేవి, లక్ష్మణ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పఠనంతో విశ్వశాంతి

కుప్పం రూరల్: భగవద్గీత పఠనంతో విశ్వశాంతి సాధ్యమని చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ అన్నారు. ఆదివారం ఆయన త్రైత సిద్ధాంత ఉగాది క్యాలెండర్లను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రబోధానంద సేవా సంఘం ప్రతినిధులు కృష్ణ, ప్రకాశ్, చరణ్, కృష్ణ, రంగప్ప, సుధాకర్, శివకృష్ణ, ఇందు పాల్గొన్నారు.